# కామెడీ
## .కామ్

**తాజా హాస్యరసం... తెలుగు బ్లాగుల నుండి!**

చలో ఢిల్లీ
జావా జావా కన్నీరు
ఓణం - అణో - పెణ్‌కుట్టి
బ్రహ్మీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
ఇంకు పెన్నూ - జామెట్రీ బాక్సు
సీను గాడు - ఇండియా ప్రయాణం
హిడింబి హిడింబి నడుమ నేను
నేను దూకిన ఒక విప్లవ జలపాతం
నేను-షాన్వాజ్ (ఓ కాల్ సెంటర్ ప్రేమ కథ)
'ఎర్రనిగాజులు' అను ఒక బ్లాక్ బస్టర్
జిమ్ముకెళ్ళురా... కండ పెంచరా
నేను - మా ఆయన - క్రికెట్టు
ఉప్మాపురాణం

విరజాజి ప్రచురణలు
http://virajaji.com

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | హిడింబి హిడింబి నడుమ నేను | 3 |
| 2. | జావా జావా కన్నీరు | 7 |
| 3. | ఓణం ఆణో పెణ్ కుట్టి (ഓണം ആണോ പെണ് കുട്ടി) | 11 |
| 4. | 'ఎర్రని గాజులు' అను ఒక బ్లాక్ బస్టర్ | 23 |
| 5. | నేను-షాన్వాజ్ ( ఓ కాల్ సెంటర్ ప్రేమ కథ ) | 31 |
| 6. | జిమ్ము కెళ్ళురా... కండ పెంచరా... | 39 |
| 7. | మా హౌసు లీడరు బయపురెడ్డి | 43 |
| 8. | వంకాయ వంటి కూరయు | 49 |
| 9. | ఊసుపోక – చతుర ముఖం! | 52 |
| 10. | ఏమున్నదక్కో!! ఓఓ! ఎమున్నదక్కా… | 58 |
| 11. | ఛలో ఢిల్లీ | 60 |
| 12. | నమ్మ బెంగలూరు | 62 |
| 13. | నేను మా ఆయన క్రికెట్టు | 70 |
| 14. | ఎంత ఘోరం! ఎంత అవమానం!! | 78 |
| 15. | ఒక ప్రయాణం | 85 |
| 16. | హై .. హై.. హైక్ | 90 |
| 17. | ఇంకు పెన్నూ - జామెట్రీ బాక్సు. | 94 |

18. రా.నా. స్టుడియోలో ఒక రోజు 98

19. నా మితాహార దీక్ష! 103

20. సీనుగాడు - ఇండియా ప్రయాణం 108

21. పెళ్ళి – అనుభవం 112

22. తరం.. తరం.... నిరంతరం.. 121

23. కొత్త కొలువులో చిన్నది, "కొత్తిమీర" నే విన్నది.... 125

24. సాఫ్ట్ వేర్ ఇంజనీరు కవిత 130

25. మామిడాకులకు విడాకులు 131

26. ఉప్మా పురాణం 135

27. నేను దూకిన ఒక విప్లవ జలపాతం 138

# హిడింబి హిడింబి నడుమ నేను

**- శ్రీవిద్య**

అవి నేను అమీర్ పేటలో హాస్టల్ వెతుక్కుంటున్న రోజులు. అక్కడ కనక మనగలిగితే ఆఫ్రికా అడవుల్లో, ఆఫ్ఘనిస్తాన్ టెర్రరిస్ట్ క్యాంపుల్లో సైతం ఆనందంగా బతికేయొచ్చని పుకారు. నేను బాగ ఆలోచించి, చింకీ ఇద్దరు అక్కాచెల్లెళ్ళు వుంటున్న హాస్టల్ రూములో చేరిపోయాను. ఇక్కడ నా ప్లానింగ్ ఏంటంటే అక్కని పడేసామనుకోండి చెల్లి పడి వుంటుంది లేదా చెల్లిని లైనులో పెట్టేస్తే అక్క నోరు మూసుకుని వుంటుంది. ఒక్క దెబ్బకి రెండు పిట్టలంటారే అలా అన్న మాట. అప్పటికీ మానవతా విలువలున్న పక్క రూమమ్మాయి మంజు నన్ను పరామర్శినించడానికి సారీ... పలకరించడానికి వచ్చి "మీ రూములో వుండే అక్కా, చెల్లి తెగ తేడా, నువ్వు వేగలేవు" అని హెచ్చరించింది కూడా. "ఇక్కడ.. ఇక్కడ.. సెవెన్ ఇయర్స్, సెవెన్ ఇయర్స్ హాస్టల్లో వున్నా, నేను తలుచుకుంటే వాళ్ళిద్దరినీ ఈ హాస్టల్ చుట్టుపక్కలే లేకుండా చెయ్యగలను" అని కారు కూతలు కూసేసాను. కానీ నాకా రోజు రాత్రే "ముందున్న గోతుల లోతు తెలీకుండా కోతలు కోయకూడదు" అన్న విషయం బాగా అర్థం అయ్యింది



ఆ అర్ధ రాత్రి నేను గాఢ నిద్రలో వున్నాను. సడెనుగా ఎవరిదో భయంకరమైన నవ్వు వినిపించింది. కళ్ళు తెరిచి చూస్తే అక్క రెండు చేతులు చాపి, వంగి హ్హా, హ్హా, హ్హా అంటూ షోలే సినిమాలో గబ్బర్ సింగులా నవ్వుతోంది. అది చూడగానే గుండె ఒక్కక్షణం ఆగిపోయింది. ఒళ్ళంతా చమటలు పట్టేసాయి. మంజు చెప్పినట్టు తేడా అంటే పిచ్చేమో. మమ్మీ... నాకు పిచ్చోళ్ళంటే చచ్చేంత భయం. ఇంక ఆ నవ్వు భరించలేక వాళ్ళ చెల్లిని లేపి "పాప నవ్వుతుంది" అని చెప్పాను. "ఓస్ అదా మా అక్క రాత్రి వచ్చేసరికి లేట్ అవుతుంది. పొద్దునే లేవ లేదు. అందుకే రాత్రే యోగా చేసుకుని పడుకుంటుంది. ఇది నవ్వాసనం" అనేసి మళ్ళీ పడుకుంది. నా బొందాసనం...అయినా పొద్దున కుదరదని రాత్రే చేసి పడుకోవడానికి ఇదేమైనా ఇస్త్రీనా...? వంకాయ,టెంకాయ కలిపితే వచ్చే హైబ్రీడు కాయ మొహం అదీను.

*******

అలారం మోగింది. టైం ఆరు. ఈ సారి చెల్లి లేచింది. ఇంక మళ్ళీ నిద్ర పట్టక ఈ సైతాను మొకాలతో వేగడం బెటరా, లేక తిరుగుతున్న ఖేతాన్ ఫ్యానుకి ఉరేసుకుని చావడం బెటరా అని కళ్ళు తెరిచి దీర్ఘంగా ఆలోచిస్తున్నాను. అదే నేను చేసిన పే...ద్ద తప్పు.చెల్లి అల్మారాలోంచి ఓ భయంకరమైన వస్తువు తీసింది. అది కత్తో, గన్నో, వేటకొడవలో అయితే నేనసలు భయపడేదాన్ని కాదు. కానీ.. కానీ... అది ఒక వయొలిన్.

"విద్యా నీకు నిద్ర పట్టటం లేదు అనుకుంటా. వయొలిన్ క్లాసుకి వెళ్ళడానికి ఇంకో అరగంట టైం వుంది. ఈలోపు నేనో పాట వాయిస్తాను. అదేంటో నువ్వు చెప్పాలే" అంది గారాలు పోతూ. చీ ఎదవ జీవితం సునామీ, సైక్లోను కలిపొస్తే ఎలా వుంటుందో అంత కన్న భయంకరంగా తయారయ్యింది. ఒక్క దెబ్బకి రెండు పిట్టల మాట దేవుడెరుగు, ఒక్క పిట్టకి రెండు దెబ్బల్లా అక్క, చెల్లి కలిపి నన్ను ఎడా, పెడా కుమ్మేస్తున్నారు అని తాళం తప్పకుండా నాలో నేను కుమిలి కుమిలి ఏడుస్తున్నాను. ఈలోపు సంగీత పిపాసి గారు కచేరి మొదలెట్టేసారు.

కుయ్.. ఇంకో కుయ్.....



కుయ్యో... ఇంకో కుయ్యో...

నేనో పిచ్చి శ్రోతని దొరికేసరకి, ఎన్నాళ్ళో వేచిన ఉదయం అంటూ రెచ్చిపోయి ...రెండో కుయ్యో లెంగ్త్, స్ట్రెంగ్త్, వేవ్ లెంగ్త్ అన్నీ పెంచేసింది. అది కాస్త కీచుమంటూ కీచుమంటూ వచ్చేసరకి నా పీచు జుత్తు భయపడి లేచి నుంచుంది. "కుయ్యో.. కుయ్యో.. కుయ్.. కుయ్.. కూ... కో......" ఇలా చెల్లి గారు జీవితం మీద రోత పుట్టేలా మోత మోగించేస్తుంటే, అక్కగారు కదలకుండా, మెదలకుండా పడుకున్నారు. పాపం పిచ్చి తల్లికి మళ్ళీ మళ్ళీ ఈ చెల్లి లొల్లి విని చెవులు చిల్లులు పడి, మెదడు మొద్దుబారిపోయినట్టుంది. ఆ క్షణంలో చెల్లెమ్మ వయొలిన్ వైలెన్స్ కన్నా అక్కయ్య గబ్బురు సింగే నవ్వే కాస్త విన సొంపుగా వుందనిపించింది.

ఇంకో పక్క చెల్లి ఆపకుండా తీగల్ని లాగి లాగి సాగదీసి లేని రాగాలు పుట్టించేస్తోంది. కొన్ని వేల ఏళ్ళ తర్వాత ఆ వయొలిన్ వాయింపుడు ఆపి "ఇప్పుడు చెప్పుకో చూద్దాం" అంది. కుయ్యోలని నా జీవిత కాలంలో విన్న ఏదో ట్యూనులోకి ఇరికించేద్దామని ఎంత జుట్టు పీక్కున్నా కుదిరి చావదే...!అమ్మో ఈ వయొలిన్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=437**